# 16. కుటుంబ ఆదాయ నిర్వహణ

**మీకు ఈ శీర్షిక వింటుంటే ఏమి అర్థం అవుతుంది? ఆదాయము అంటే ఏదైనా పని ద్వారా వచ్చిన డబ్బును ఆదాయం అని అంటారు. కుటుంబ సభ్యులందరి ద్వారా సంపాదించిన డబ్బు లేదా ధనము కుటుంబ ఆదాయమని అంటారు. కుటుంబ సభ్యులందరి అవసరాలను తీర్చడానికి డబ్బు అవసరమవుతుంది. అందుకోసం కుటుంబ ఆదాయమును జాగ్రత్తగా వాడుకోవడానికి ఆదాయ నిర్వహణతో సాధించవచ్చు.**

**ఉద్దేశ్యం**

- కుటుంబ ఆదాయాన్ని అర్థం నిర్వచించగలరు.
- కుటుంబ ఆదాయం యొక్క జీబితాను సిద్దం చేయగలరు.
- కుటుంబ ఆదాయ నిర్వహణ యొక్క ఉపయోగాన్ని తెలుసుకుంటారు.
- పొదుపు మరియు ఖర్చులను తెలుసుకుంటారు.
- ఖర్చుల యొక్క ప్రణాళిక చేయడం, ఖర్చులను ఎలా తగ్గించుకోవాలో నేర్చుకోవడం.

**క్రింద ఇవ్వబడిన పేరాను పెద్దగా మరియు స్పష్టంగా చదవండి:**

ఆదాయం :– కుటుంబ సభ్యులందరి ద్వారా సంపాదించిన డబ్బును కుటుంబ ఆదాయమని అంటారు.

పొదుపు :– భవిష్యత్ అవసరాలను తీర్చేందుకు మన ఆదాయం నుండి కొంత డబ్బును దాచుకునే డబ్బును పొదుపు అని అంటారు.

ఆదాయమును పెంచడానికి :– మీ సామర్థ్యము, నైపుణ్యము మరియు జ్ఞానము ఆధారంగా అదనపు ఆదాయం యొక్క మూలాన్ని కనుగొనడానికి ప్రయత్నించడం. ఉదాహరణకు ట్యూషన్ చెప్పడం, బట్టలు కుట్టడం మొ॥వి. పార్ట్ టైం మరియు అదనపు టైం లో పని చేయడం, కిచెన్, గార్డెన్ లేదా కోళ్ళ పెంపకం మొ॥వి.

ఖర్చులను తగ్గించడం :– ఆహారాన్ని పాడు చేయకుండా, బయట భోజనం చేసే అలవాట్లను తగ్గించుకోవడం, ఒక్కసారి మాత్రమే ఇంటికి కావలసిన సరుకులను కొనుగోలు చేయడం, అనవసరమైన కొనుగోళ్ళను తగ్గించుకోవడం, అవసరమైన స్టేషనరీ మరియు పేపర్, పెన్సిళ్ళను ఉపయోగించడం, విద్యుత్ మరియు నీరును అనవసరమైన వాడకాన్ని తగ్గించడం.

**ఆక్టివిటి–1 :** ఆదాయం అంటే అర్థం కుటుంబ సభ్యులందరి ద్వారా వచ్చిన డబ్బు. ఆదాయ వనరులంటే ఏమిటి? ఆదాయ వనురుల యొక్క జాబితాను తయారు చేయండి.

**ఆక్టివిటి-2 :** మీరు ఈ వారంలోని అన్ని ఖర్చులను జాబితాలో రాయండి. వాటిలోని అన్ని పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి.

**ఆక్టివిటి-3 :** విద్యార్థులను గ్రూపులుగా చేయండి. ప్రతి గ్రూపుకు వేరు వేరు ఆదాయాన్నిచ్చి వాటికి సరైన పొదుపు మరియు వ్యయ ప్రణాళికలను తయారు చేయమని చెప్పండి. ఉదాహరణకు కుటుంబంలోని 5గురు సభ్యులను తీర్థయాత్రకు పంపించడం, మీ కుటుంబానికి చెందిన 6 మంది సభ్యుల నెల ఖర్చులు రాయడం, మీ తల్లిదండ్రులను వివాహం కోసం వేరే గ్రామానికి పంపించడం, గుజరాత్ దర్శన్ పిక్నిక్ కోసం మీ స్నేహితులతో వెళ్ళడం, మీ స్నేహితులకు కొత్త సంవత్సరపు సర్‌ప్రైజ్ పార్టీని ఇవ్వడం, మీ ఇంట్లో పూజకు 10 మంది స్నేహితులు వచ్చి భోజనం కూడా చేస్తారు.

**రండి చర్చిద్దాము :**

1. మీ బంధువుల కోసం స్వెట్టర్ అల్లడం, బట్టలు కుట్టడం, కుటుంబం కోసం కూరగాయలను పెంచడం ఈ పనుల వల్ల మీ ఆదాయం పెరుగుతుందా?

2. పొదుపు ఎందుకు చేస్తారు? పొదుపు ఎందుకు అవసరం?

3. వ్యయాన్ని ఏ మార్గాల ద్వారా తగ్గించవచ్చు?

**ఆక్టివిటి-4 :** క్రింద ఇచ్చిన పరిస్థితులలో మీరు మీ ఇంటి ఖర్చును తక్కువ చేయడంలో ఎలా సహాయపడతారు?

1. మీ తండ్రికి యాక్సిడెంట్ అయింది కావున వారు ఇప్పుడు ఉద్యోగానికి వెళ్ళడం లేదు, దాని కారణంగా జీతం రాలేదు. మీరు ఏ విధంగా ఇంటి ఖర్చులను తగ్గించగలరు? సలహాను ఇవ్వండి.

2. ఈ సంవత్సరం అతివృష్టి వల్ల మీ పంటను నష్టపోయారు. మీ ఇంటి ఖర్చులు ఆ పొలంపై వచ్చే ఆదాయంతో గడుస్తుంది. కానీ ఇప్పుడు మీ ఇంటి ఖర్చులను ఎలా తగ్గించగలరు?

3. మీ తల్లికి అకస్మాత్తుగా అనారోగ్యానికి గురయ్యారు. దీని వల్ల ఇంట్లో డబ్బుకు చాలా ఇబ్బందిగా ఉంది. మీరు మీ ఇంటి ఖర్చును ఎలా తగ్గించగలరు?

4. మీ పెద్దన్నయ్య సంపాదించి ఇంటికి కావలసిన ఖర్చులకు డబ్బు ఇస్తాడు. కానీ, అతను కొంత డబ్బును ఇన్వెస్ట్‌మెంట్‌లో పెట్టాడు మరియు అతను ఇంటి ఖర్చులకు ఇచ్చే డబ్బును తగ్గించాడు. మీరు మీ ఇంటి ఖర్చును ఎలా తగ్గించగలరు?

5. మీ ఇంట్లో దొంగలు పడి అంతా దోచుకుపోయారు. అప్పుడు మీరు మీ ఇంటి ఖర్చును ఎలా తగ్గించగలరు?

**కఠిన పదాలు :** వ్యయం, సంపాదించడం, అమ్మకం, డిస్కౌంట్, పార్ట్‌టైం, అనవసరమైన, మితవ్యయం